క్లుప్తంగా

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



విజయనగరం కేంద్రాస్పత్రిలో చికిత్స పొందుతున్న అప్పలనర్సమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ కోటిబాబు

దెంకాడ: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న జొన్నాడ గ్రామానికి చెందిన దిండి అప్పలనర్సమ్మకు వలంటీర్ బవిరిశెట్టి కోటిబాబు శనివారం పింఛన్ అందించాడు. జొన్నాడ గ్రామానికి చెందిన దిండి అప్పలనర్సమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విజయనగరంలోని కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో వలంటీర్ ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేయడంతో లబ్ధిదారు సంతోషం వ్యక్తం చేసింది.

'జగనన్న సురక్ష'ను విజయవంతం చేయాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి అరుణకుమారి

విజయనగరం రూరల్: ఈ నెల 4 నుంచి మండలంలో నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి అరుణకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె శాఖల వారీగా చేపడుతున్న అభివృద్ధి పనులు, పురోగతిపై అధికారులతో మాట్లాడారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడాలని సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు అంతా పాల్గొనాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా వెంకటరావు, తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, మండలశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల రక్తదానం



రక్తదానం చేసిన దాతలకు పండ్లు అందజేస్తున్న ట్రాఫిక్ ఎస్సై లోవరాజు

విజయనగరం క్రైమ్: అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో శనివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ట్రాఫిక్ పోలీసులు రక్తదానం చేశారు. వీరితో పాటు ఆర్మ్‌డ్ రిజర్వ్, ఎస్‌టీఎఫ్ పోలీసులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి పలువురికి స్ఫూర్తిగా ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ, నిరంతరం సేవాదృక్పథంతో ప్రజలకు మేలు చేస్తున్న పోలీసులు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసపత్రం, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై లోవరాజు పాల్గొన్నారు.

'విజయనగరం వనం' నిర్మాణ పనుల పరిశీలన



విజయనగర వనంలో నిర్మాణాలను పరిశీలిస్తున్న డీఎఫ్ఓ వెంకటేష్, తదితరులు

విజయనగరం ఫూల్‌బాగ్: సారిపల్లి సెంట్రల్ నర్సరీలో నిర్మిస్తున్న విజయనగరం వనం పనులను జిల్లా అటవీ శాఖాధికారి ఎస్. వెంకటేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయితీపై అటవీశాఖ నర్సరీల్లో విక్రయిస్తున్న మొక్కలను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేయాలని కోరారు. బాదం, తురాయి. వేప, ఎర్రచందనం, పనస, కానుగ, పారిజాతం, రావి, ఆకాశమల్లి, తదితర మొక్కలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బొత్స అప్పలరాజు, డీఆర్ఓ ప్రహ్లాదరావు, ఎఫ్ఎస్ఓ కేవీఎస్ రాజు, ఎఫ్‌బీఓ శ్రీను, తదితరుల పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

గంట్యాడ: కల్తీ విత్తనాలు విక్రయిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తప్పవని కొత్తవలస ఏడీఏ విజయ హెచ్చరించారు. మండలంలోని కొండతామరపల్లి, బుడతానపల్లి, కొఠారుబిల్లి జంక్షన్‌లోని విత్తన దుకాణాల్లో వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు శనివారం సంయుక్తంగా తనిఖీలు చేశారు. రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు. ధరల పట్టిక వివరాలు రైతులకు కనిపించేవిధంగా దుకాణాల వద్ద ఏర్పాటు చేయాలని దుకాణాల యజమానులకు సూచించారు. ఏఓ శ్యామ్‌కుమార్ , కానిస్టేబుల్ గణపతిరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే పరమావధి..

● ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: ప్రజల సంక్షేమమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కనిమెల్లలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 236 మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన వివిధ రకాల ధ్రువ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో దాదాపు 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, ఫీజు రీయింబర్స్‌మెంట్, తదితర పథకాల నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ కావడం గొప్ప విషయమన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన కోడి కూయకముందే వలంటీర్లు పింఛన్లు అందిస్తున్నారని చెప్పారు. సచివాలయ వ్యవస్థతో సుపరిపాలన అందిస్తున్నారని, ఈ విషయంలో ఏపీ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే మంత్రంగా వచ్చే సార్వత్రిక ఎన్నికలకు వెళ్తామన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ సీఎం చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికలలో జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కల్యాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మహంతి సీతాలక్ష్మి, వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, పి.లక్ష్మీనారాయణ, నడిపేన రమణ, దాడిశెట్టి త్రినాథరావు, మహంతి లక్ష్మణరావు, పులపా ప్రసాదరావు, సోమాదుల రమణ, గణేష్, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల రూరల్: అలుగోలులో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు

అర్హులందరికీ సంక్షేమం..

భోగాపురం: రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని నందిగాం పంచాయతీ రామచంద్రపేట, ముక్కాం సచివాలయాల పరిధిలో మండల ప్రత్యేకాధికారి సుధారాణి, ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు, తహసీల్దార్ సీహెచ్ బంగార్రాజు, ఈఓపీఆర్‌డీ సురేష్, డీటీ శ్రీనివాసరావు అధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో పథకాలు అందని లబ్ధిదారులను గుర్తించి, అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. మండలంలో ఉన్న 16 సచివాలయాల్లో శనివారం నుంచి 31 రోజుల పాటు జగనన్న సురక్ష క్యాంప్‌లు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టీడీ అధినేత చంద్రబాబునాయుడు అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగనన్నను గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం 796 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, పడాల శ్రీనివాసరావు, మత్స్యశాఖ డైరెక్టర్ నరసింహులు, గరే మురళీమోహనరావు, దుక్క రమణ, అప్పన్న, వాసుపల్లి రొయ్యుడు, దాట్ల శ్రీను, అపురభుక్త పైడినాయుడు, పూడిక నూకరాజు, పిగుడు రాంబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసాథులు, తదితరులు పాల్గొన్నారు.

సువర్ణ అధ్యాయం..

నెల్లిమర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన ఒక సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కొనియాడారు. మండలంలోని అలుగోలు, చిన బూరాడపేట గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబుతో కలిసి పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అవసరమైన సిబ్బందిని నియమించారని తెలిపారు. సచివాలయాల ద్వారా ఇప్పటికే ఉన్న ఊరిలోనే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని, ఒక వేళ ఎవరికైనా అర్హత ఉండి లబ్ధి చేకూరకపోతే జగనన్న సురక్ష కార్యక్రమంతో సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.



భోగాపురం: లబ్ధిదారునికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

జగనన్న సురక్ష.. ప్రజలకు రక్ష-ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స

జగనన్న సురక్ష కార్యక్రమం అన్ని వర్గాల ప్రజలకు రక్ష అని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. ప్రజలకు మరింతగా ప్రభుత్వ సేవలు అందాలనే ఏకైక లక్ష్యంతో సీఎం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవసరమైన సేవలను గుర్తించాలన్నారు. అనంతరం స్థానిక ఎంపీటీసీ సభ్యుడు వైకుంఠం గ్రామంలో సీసీ డ్రైన్ల సమస్యను ఎమ్మెల్యే బడ్డుకొండ దృష్టికి తీసుకు వెళ్లగా.. సుమారు రూ.12 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. బూరాడపేటలో 219 మందికి, అలుగోలులో 155 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమళ్ల వెంకటరమణ, టూరిజం బోర్డు రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠంనాయుడు, సర్పంచ్ బంగారమ్మ, ఎంపీటీసీ సభ్యుడు జగన్నాథం, తహసీల్దార్ కేవీ రమణరాజు, ఎంపీడీఓ గిరిబాల, ఈఓపీఆర్డీ భానోజీరావు, నాయకులు అల్తి ఆదినారాయణ, బెల్లాన రామారావు, మక్కువ వెంకటరమణ, కర్రోతు వెంకటరమణ, వాల్లే అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా వాసవీ క్లబ్ సేవలు

● క్లబ్ ఇంటర్నేషనల్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కామరాజు

విజయనగరం: వాసవీ క్లబ్ సేవలు దేశవ్యాప్తంగా విస్తృతం చేయనున్నట్లు ఆ క్లబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ వైస్ ప్రెసిడెంట్ కొల్లూరు కామరాజు అన్నారు. శనివారం స్థానిక పంచ ముఖాంజనేయ స్వామి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సమాజం కోసం వైశ్య జాతి పుట్టిందన్నారు. సంపాదించిన దానిలో కొంత ధనాన్ని ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాలకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ ఆలవెల్లి శేఖర్, జోనల్ చైర్మన్ ఏవీ కృష్ణారావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్, కార్యదర్శి సముద్రాల నాగరాజు, కోశాధికారి ఏవీఎస్ కుమార్, అడ్డా నర్సింగరావు, డిమ్స్ రాజు, గుంపెన నారాయణరావు, ఇందిరా, వనితా క్లబ్ జోనల్ చైర్మన్ కుమారి, అధ్యక్షురాలు పేర్ల రమ్య, కార్యదర్శి వరలక్ష్మి, మాచర్ల గుప్త, నానాజీ, తదితరులు పాల్గొన్నారు



విద్యార్థినికి చెక్ అందజేస్తున్న వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కామరాజు

విద్యార్థికి అండగా...

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సాలూరు ప్రాంతానికి చెందిన సముద్రాల మధులత ఇంటర్ మీడియట్ చదివేందుకు రూ. 30 వేల ఆర్థిక సాయం చేశారు. మధులత పదో తరగతిలో 541 మార్కులు సాధించింది. ఇంటర్మీడియట్ చదివేందుకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో విద్యార్థినికి వాసవీ క్లబ్ ఆర్థిక సాయం చేసింది.

వైద్యులు ఆరోగ్య ప్రదాతలు

● ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జేసీ నాయుడు

విజయనగరం: వైద్యులు ఆరోగ్య ప్రదాతలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు (ఎలెక్ట్) డాక్టర్ జేసీ నాయుడు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, విజయనగరం జిల్లా శాఖ, సీతం ఇంజినీరింగ్ కాలేజీ సంయుక్తంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కని, పెంచేది తల్లిదండ్రులైతే, కనిపించే దైవం వైద్యుడని చెప్పారు. ఏపీ గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని సీతం ఇంజినీరింగ్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎం శశిభూషణరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు జాడ శ్రీకాంత్, పీఎస్‌వీ రామారావు, భాగ్యశ్రీ, దివ్యదీప్తి, శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంఘ కార్యదర్శి సుభద్రాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామ్మూర్తి, కెప్టెన్ సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ జేసీ నాయుడును సత్కరిస్తున్న నిర్వాహకులు

ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి



విజయనగరం రూరల్: జగనన్న కాలనీ నిర్మాణాల వద్ద అధికారుల బృందం



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి జమదగ్ని

● మండల ప్రత్యేకాధికారి జమదగ్ని

దెంకాడ: జగనన్న కాలనీల్లో ప్రారంభం కాని ఇళ్లను వెంటనే లబ్ధిదారులు ప్రారంభించాలని మండల ప్రత్యేకాధికారి, ఉద్యానవనశాఖ ఎ.డి జమదగ్ని అన్నారు. మండలంలోని రఘుమండ జగనన్న కాలనీలో హౌసింగ్ డే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఏమైనా అవసరాల ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడేల విష్ణు, హౌసింగ్ డీఈఈ మురళి, ఎంపీడీఓ స్వరూపారాణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుంకలాంలో హౌసింగ్ డే..

విజయనగరం రూరల్: మండలంలోని గుంకలాంలో మండల ప్రత్యేకాధికారి అరుణకుమారి ఆధ్వర్యంలో శనివారం హౌసింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీలో గృహ నిర్మాణాల పురోగతిని అధికారుల బృందం పరిశీలించింది. మండల ప్రత్యేకధికారిణి అరుణకుమారి లబ్ధిదారులతో మాట్లాడుతూ, గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేస్తే, బిల్లులు వెంటవెంటనే మంజూరవుతాయని చెప్పారు. కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి డి.తిరుపతినాయుడు, సర్పంచ్ కునుకు వెంకటరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ భవానీ, మండల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న జైన్

విజయనగరం ఫోర్ట్: రక్తదానం సామాజిక బాధ్యతగా గుర్తించాలని రోటరీ క్లబ్ పూర్వపు గవర్నర్ ఆర్‌కే జైన్ అన్నారు. శనివారం స్థానిక తిరుమల ఆస్పత్రిలో వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడవచ్చునని చెప్పారు. ఆరోగ్యవంతమైన ప్రతిఒక్కరూ ఏడాదికి నాలుగు పర్యాయాలు రక్తదానం చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుమల ప్రసాద్, డాక్టర్ కృష్ణకాంతి, డాక్టర్ పీఎస్‌వీ రామారావు, నారాయణ, రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.

4 నుంచి 'జగనన్న సురక్ష'

● ఎంపీడీఓ గంటా వెంకటరావు

విజయనగరం రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలో ఈ నెల 4 నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గంటా వెంకటరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, 11 రకాల సేవలను ఎటువంటి చార్జీలు వసూలు చేయకుండా ప్రజలకు అందించనున్నట్లు చెప్పారు. మండల శాఖ అధికారులను రెండు బృందాలుగా ఏర్పాటు చేసి మండల పరిధిలోని గ్రామాల్లో ఈ నెల 4వ తేదీ నుంచి 25 వరకు పర్యటిస్తారని తెలిపారు. ఎంపీడీఓ, డీటీ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ ఒక బృందంగా.. తహసీల్దార్, ఈఓపీఆర్డీ, ఆర్ఐ ఒక బృందంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 4న జొన్నవలస, కొండకరకాం గ్రామ సచివాలయాల్లో.. 6న గుంకలాం, రాకోడు.. 11న ద్వారపూడి, సారిక.. 13న దుప్పాడ, కోరుకొండ.. 18న గొల్లలపేట, నారాయణపురం.. 20న చెల్లూరు, మలిచర్ల.., 25న బియ్యాలపేట గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. మ్యుటేషన్ ఫర్ ట్రాన్స్‌క్షన్, మ్యుటేషన్ ఫర్ కలెక్షన్స్, వివాహ ధ్రువీకరణ పత్రం, ఎఫ్‌ఎంసీ (ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్), ఆధార్‌కార్డు అనుసంధానం, కౌలు రైతుల గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



గంటా వెంకటరావు, ఎంపీడీఓ

ఎమ్మెల్యే బడ్డుకొండను కలిసిన సారిపల్లి నిర్వాసితులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సారిపల్లి తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ నిర్వాసితులు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడును శనివారం అలుగోలు గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రాజెక్ట్‌లో నష్టపోయిన గ్రామాన్ని ప్రాజెక్ట్ ఎఫెక్టెడ్ గ్రామంగా పరిగణిస్తూ పీఏఎఫ్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పీఏఎఫ్ జాబితాను సంబంధిత అధికారులు తయారు చేశారు. అయితే ప్యాకేజీ జాబితాలో 50 కుటుంబాల పేర్లు చేర్చాలని నిర్వాసితులు వినతిపత్రం సమర్పించారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రమణరాజును ఆదేశించారు.



నిర్వాసితులు ఇచ్చిన వినతిపత్రంపై సంతకం చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ

శాంతిభద్రతలు కాపాడాలి

విజయనగరం టౌన్: మణిపూర్‌లో శాంతిభద్రతలు కాపాడాలని ఏసు ప్రేమాలయం చర్చి నిర్వహకుడు అలజంగి రవికుమార్ కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక చర్చి ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితులకు పునరావాసం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు చిట్టిబాబు, ఏసురత్నం, భానుమూర్తి, జాకబ్, ఇజ్రాయిల్ , విక్టర్‌బాబు, నాగేశ్వరరావు, నిర్మలమ్మ, చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయసేకరణ

వేపాడ: సోంపురం పంచాయతీలో రోడ్డు మెటల్, బిల్డింగ్ స్టోన్ తవ్వకాలకు అనుమతులకు సంబంధించి కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయ ఈఈ సరిత, డీఆర్‌ఓ గణపతిరావు సమక్షంలో సోంపురంలో శనివారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. డీఆర్‌ఓ మాట్లాడుతూ సర్వే నంబర్-7లో 2.97 హెక్టార్లలో రోడ్డుమెటల్, బిల్డింగ్ స్టోన్ తవ్వకాలకు మెస్సర్ పరమేశ్వరీ ఇండస్ట్రీస్, స్టోన్ క్రషర్‌కు సంబంధించి అనుమతులు మంజూరుపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలియచేయాల్సిందిగా కోరా రు. గ్రామస్తులు మాట్లాడుతూ క్వారీ,క్రషర్‌లో స్థానికులకు ఉపాధి కల్పించాలని, దుమ్ము, ధూళి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలకు లోబడే క్వారీ, క్రషర్ నిర్వహిస్తామని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. భూగర్భగనులశాఖ విజిలెన్స్ అధికారులు, తహసీల్దార్ ప్రసన్నకుమార్, డీటీ సన్యాసినాయుడు పాల్గొన్నారు.



ప్రజాభిప్రాయసేకరణలో డీఆర్‌ఓ గణపతిరావు, ఈఈ సరిత

రూ.12 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

చీపురుపల్లి: మండలంలోని పుర్రేయవలసలో రూ.12 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష శనివారం పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ శ్మశానవాటికకు రోడ్డు సదుపాయం లేకపోవడంతో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు నిధులతో రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తన ఎంపీ ల్యాడ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారని, మండల పరిషత్ నుంచి రూ.2 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, అధికార్ల శ్రీనుబాబు, కంది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు